నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేయాలి

- కార్యకర్తలను కాపాడుకుంటాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి
- పార్టీలో 300 మంది చేరిక

పార్టీలో చేరిన యువకులతో పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం/మంగపేట, నవంబర్ 15 : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం యువత కృషి చేయాలని, ఈ స్థానాన్ని సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు సూచించారు. బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో యువకులు, మహిళలు 150 మంది, అలాగే మంగపేట మండలంలోని మల్లూరు, శనగకుంట నుంచి బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు 150 మంది సీనియర్ నాయకుడు తాటి కృష్ణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ విధానాలు నచ్చక ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉందన్నారు. మ్యానిఫెస్టో అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ వస్తే అంధకారమే అన్న విషయం కర్ణాటకను చూస్తే అర్థమవుతుందన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఖాజాపాషా, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, వలీబాబా, ఇజాజ్, కాత యాదగిరి, దన్నపునేని కిరణ్, సర్దార్‌పాషా, ఫత్తే మహ్మద్, మెరుగు వెంకటేశ్వర్లు, తోట రమేశ్, పూజారి శ్రీనివాస్, మోహన్‌రావు, జనార్ధన్, నరేందర్, రతన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారిలో వైఎస్ఆర్సీపీ ఏటూరునాగారం మండల యూత్ అధ్యక్షుడు పాలకుర్తి దిలీప్, చంద్ర శ్రావణ్‌కుమార్, మాదిరి మధు, మంతెన ఉమేశ్, పెనుగొండ ప్రసాద్, మద్దిరాల సంతోశ్, ముక్కెర ధనుష్, సాదనపల్లి రాజ్‌కుమార్, ఎర్రల శ్రావణ్, ఉసిర్ల శ్రీను, చింతల రాజేశ్, అఖిల్, స్వామి, నారా ప్రశాంత్, చిక్కుల వినోద్, పండుగ సునీల్, చిటమట సంధ్య, కాంతయ్య, యాకూబీ, వరలక్ష్మి, చిటమట రాజు, పల్లెబోయిన మొగిలి, ఉచిత సంపత్, శ్రీను, సింధూజ, కుమారస్వామి, కనకలక్ష్మి తదితరులున్నారు.

ములుగు బరిలో 11 మంది..

నామినేషన్లు ఉపసంహరించుకున్న ఐదుగురు

విత్‌డ్రా చేసుకుంటున్న పోమానాయక్

ములుగు, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : ములుగు అసెంబ్లీ ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణకు బుధవారం తుది గడువుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. కాగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు అంగోత్ తారక్, పోరిక పోమానాయక్, బడే విద్యాసాగర్, భూక్యా అమర్‌సింగ్, మడే పూర్ణిమ తమ నామినేషన్లను ఫామ్-5 సమర్పించి స్వచ్ఛందంగా ఉపసంహరించుకున్నారు. నియోజకవర్గానికి మొత్తం 29 నామినేషన్లు దాఖలు కాగా, స్క్రూటినీ అనంతరం 16 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదించిన విషయం తెలిసిందే.

బరిలో నిలిచింది వీరే..

జాతీయ పార్టీలైన బీఆర్ఎస్ నుంచి బడే నాగజ్యోతి, కాంగ్రెస్ నుంచి ధనసరి అనసూయ (సీతక్క), బీజేపీ నుంచి అజ్మీరా ప్రహ్లాద్, బీఎస్పీ నుంచి భూక్యా జంపన్న, ప్రాంతీయ పార్టీలైన ఎంసీపీఐ నుంచి నూనావత్ చంద్రు నాయక్, ధర్మసమాజ్ పార్టీ నుంచి మల్యాల మనోహర్, గోండ్వానా దండకారణ్యం పార్టీ నుంచివజ్జ జ్యోతిబసు, స్వతంత్ర అభ్యర్థులైన కాకుల సమ్మయ్య, బంగారి నరేశ్, మద్దిల వెంకటేశ్వర్లు, వజ్జ సమ్మక్క బరిలో నిలిచారు.

ప్రజా ఆశీర్వాద సభా స్థలి పరిశీలన

ములుగు, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ) : ముఖ్యమంత్రి కేసీఆర్ ములుగులో పాల్గొననున్న ప్రజా ఆశీర్వాద బహిరంగ సభా స్థలిని బుధవారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ నెల 24న నిర్వహించే బహిరంగ సభకు అనువైన స్థలంతో పాటు హెలీప్యాడ్ స్థలాన్ని చూశారు. బండారుపల్లి రోడ్డులోని తంగేడు మైదానాన్ని పరిశీలించి తగిన ఏర్పాట్లపై చర్చించారు. ఆయన వెంట రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి, నాయకులు బేతెల్లి గోపాల్‌రెడ్డి, సకినాల శశికాంత్, వెల్పూరి సత్యనారాయణరావు, పత్తిపల్లి ఎంపీటీసీ మహేష్‌నాయక్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు విష్ణువర్ధన్ ఉన్నారు.

తంగేడు మైదానాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, చిత్రంలో సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా బిర్సాముండా జయంతి

నివాళులర్పిస్తున్న నాగ రమేశ్

మంగపేట, నవంబర్15 : మండలంలోని వాగొడ్డుగూడెంలో వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో బిర్సా ముండా 149వ జయంతి వేడుకలు చౌలం సాయిబాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేశ్, బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, పలకలు, నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో బాడిశ నవీన్, మడకం రాజేశ్, కొమరం శివాజీ, గట్టిపల్లి అర్జున్, నవీన్, సున్నం సురేశ్, సింధు, మడకం నర్సయ్య, గ్రామ పెద్దలు సున్నం భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెం పాఠశాలలో మాక్ పోలింగ్

ఏటూరునాగారం, నవంబర్ 15 : మండలంలోని రామన్నగూడెం జడ్పీ పాఠశాలలో బుధవారం హెచ్ఎం కే మల్లయ్య, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయురాలు పర్వతాల రమాదేవి ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించారు. టెన్త్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారి, పీవో, ఏపీవో, ఓపీవోల పాత్రలు పోషించారు. అభ్యర్థులుగా స్పందన, దినేశ్, వైష్ణవి, సృజన, అరుణ్‌కుమార్ పోటీ పడ్డారు. నామినేషన్లు వేయడం, గుర్తులు కేటాయించడం, స్క్రూటినీ చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఎన్నికల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.

ములుగు రూరల్ : అబ్బాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాడ్వాయి : ఎర్రగడ్డలో ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులు

ఊరూరా.. ఉత్సాహంగా

- హోరెత్తుతున్న బీఆర్ఎస్ ప్రచారం
- ఇంటింటికీ తిరుగుతున్న శ్రేణులు
- నాగజ్యోతికి ఓటేయాలని వినతి

ములుగు రూరల్, నవంబర్ 15 : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థిని గెలిపించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు ఊరూరా ఉత్సాహంగా కదులుతున్నారు. నాగజ్యోతి కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని అబ్బాపురం గ్రామంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. 10 ఏళ్లలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. ప్రచారంలో గ్రామ సర్పంచ్ గండి కల్పనాకుమార్, ఎంపీటీసీ ఆరెందుల రాధికాకుమార్, ఉప సర్పంచ్ నల్లెల్ల ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ సూరం రమేశ్, ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు ఆరెల్లి రవి, వార్డు సభ్యులు అనంతగిరి రవి, నాయకులు ఓరుగంటి లింగమూర్తి, రాస కుమార్, అన్న తిరుపతి, కల్వల భద్రయ్య, బుట్టి స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.

తాడ్వాయిలో..

తాడ్వాయి : బీఆర్ఎస్‌తోనే ములుగు నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నాయకులు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారి సాంబయ్య ఆధ్వర్యంలో తాడ్వాయి, ఎర్రగడ్డలో, ఉప సర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇందిరానగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి, మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రచారంలో నాయకులు శివయ్య, మనోజ్‌రెడ్డి, వంశీ, చింటు, సలెందర్, రాజు, గంగరాజు, నవీన్, విశ్వనాథం, లక్ష్మయ్య, రామయ్య, శ్రీనివాస్, అనిల్, రాజు, వెంకట్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కల్యాణ్, రోహిత్, శ్రవణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేటలో..

గోవిందరావుపేట : బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోరుతూ గురువారం మండలంలోని బుస్సాపురంలో నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు కేదారి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నాగజ్యోతిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ ములుగు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిశ నాగరమేశ్, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి అన్నారు. మండలంలోని పాత చీపురుదుబ్బ, కొత్త చీపురుదుబ్బ, వాగొడ్డుగూడెం, నడిమిగూడెం, రామచంద్రునిపేట, కేసీఆర్ కాలనీ, చుంచుపల్లి తదితర గ్రామాల్లో బుధవారం వారు స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడేల్లోని ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పగడాల వెంకటరెడ్డి, చింత చంద్రరావు, సున్నం రాంబాబు, గొడుగు నరేశ్, జలసూత్రం వాసు, రఘు, ముంజంపల్లి సంపత్, ఎర్ర వెంకటేశ్, గుమ్ముల వీరస్వామి, మునిగెల మహేశ్, మద్దెల బాబూరావు, కొమరం శివాజి, గట్టిపల్లి అర్జున్, పెండకట్ల చెన్నయ్య, మద్దెల కృష్ణ, మద్దెల సత్యం, భాస్కర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం : మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగా కొనసాగుతోంది. భూటారం, ఎక్కెలతో పాటు మండల కేంద్రంలోని వాడ వాడల్లో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలకు ఓటర్లు మోసపోవద్దన్నారు. ప్రచారంలో జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, తాడూరి రఘు, మెరుగు వెంకటేశ్వర్లు, ఈసం స్వరూప, కాత యాదగిరి, చంద్రబాబు, భోజారావు, సప్పిడి వెంకట్రాం నర్సయ్య, ముంజ రాజేందర్, సోయం రత్నం తదితరులు పాల్గొన్నారు.


గోవిందరావుపేట : బుస్సాపురంలో ప్రచారం

మంగపేట : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం : ఎక్కెలలో వలియాబీ ప్రచారం